మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :135 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 11-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## సీఎం ఢిల్లీ పర్యటనలతో నేతల్లో ఆశలు..



**నమస్తే హైదరాబాద్ :** అగ్రనేతల ఢిల్లీ పర్యటనలు చూసి.. వాళ్లంతా బోలెడు ఆశలు పెట్టుకున్నారు. ఈ పండక్కి పదవుల దావత్ చేసుకుందామని ఎంతో ఆశపడ్డారు. ఇగ టైగర్‌కి టైమొచ్చిందని అనుచరుల దగ్గర గప్పాలు కొట్టారు. ఇప్పుడేమో అసలు విషయం తెలిసి.. యే రాలే.. టైగర్‌కు టైం రాలే.. అని సర్ది చెప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారట. దసరా ఎలాగూ లేదు.. దీపావళికైనా ధమాకా పేలుతుందా? లేదా? అని ఎదురుచూస్తున్నారట. ఇంతకీ ఇదంతా ఏంటసలు అనుకుంటున్నారా? దెన్ హ్యావ్ ఏ లుక్.పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో%ా% నామినేటెడ్ పదవుల కోసం పోటాపోటీగా ఎగబడిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు%ా% ఇప్పుడు సేమ్ టు సేమ్%ా% పార్టీ పదవుల కోసం కూడా అలాగే ఎదురు చూస్తున్నారు. నామినేటెడ్ పోస్టులు దక్కనివారు కనీసం అధికార పార్టీలో ఏదో ఒక పదవి దక్కకపోదా? అని ఎదురుచూస్తున్నారట. కళ్లు కాయలు కాచేలా వెయిట్ చేస్తున్నారు. ఈరోజు, రేపు అంటూ%ా% ఊరిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్.. దసరా పండగ సందర్భంగా ఆ పందేరాన్ని పూర్తి చేయాలని భావించింది. దీంతో ఈ పండక్కి పదవులు దక్కించుకుని.. ఫుల్ దావత్ చేసుకుందామనుకున్నారు నేతలు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. ఢిల్లీ పర్యటనకు వెళ్లడంతో.. ఈ దసరాలోపు పదవులు పక్కా అనే విశ్వాసం నాయకుల్లో మరింత పెరిగింది. దసరాకు పదవుల దమాకా.. అంటూ భారీగా ప్రచారం కూడా జరిగింది. పీసీసీ కార్యవర్గంతో పాటు, మిగిలిపోయిన నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా జరిగిపోతుందంటూ.. గాంధీభవన్ సర్కిల్‌లో విస్తృత చర్చే జరిగింది. అయితే, నేతలు పెంచుకున్న ఆశలపై%ా% నీళ్లు చల్లినట్టుగా సరికొత్త ముచ్చట తాజాగా వెలుగులోకి వచ్చింది. పండగలోపు పదవుల పందేరం ఉండేలా లేదని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఆలోపే పూర్తవుతుందనుకున్నా.. ఆ అవకాశం కనిపించట్లేదట. అలా ప్రకటన రాగానే.. ఇలా పదవీ బాధ్యతలు చేపట్టి, దసరాకు మరో దసరాను జోడించి సెలబ్రేట్ చేసుకోవాలనుకున్న నేతలు.. తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారట.పార్టీ ముఖ్యులు ఢిల్లీ వెళ్లి%ా% పిసిసి కార్యవర్గంతో పాటు నామినేటెడ్ పోస్టులు, క్యాబినెట్ విస్తరణ సహా కీలక అంశాలపై చర్చించినట్టు ప్రచారం జరిగింది. దీంతో వెరీ సూన్%ా% పదవుల జాతర పక్కాగా ఉంటుందని అంతా అనుకున్నారు. అయితే ఢిల్లీ వెళ్లి ఖర్గే సహా అగ్రనేతలతో సమావేశమైన రేవంత్%ా% పార్టీ పదవులపై ఎలాంటి చర్చా జరపలేదని తెలుస్తోంది. ఆ అవకాశం కూడా రాలేదట. ఎందుకంటే, జమ్ము కాశ్మీర్, హర్యానా ఎన్నికల ఫలితాలపై పార్టీ పోస్టుమార్టం చేస్తోందట. దీంతో, తెలంగాణలో పదవుల పంపకం అంశాన్ని, ఇప్పటికి పక్కనపెట్టినట్టు తెలుస్తోంది. దసరాలోపు పక్కాగా ఏదో ఒక పదవి పక్కాగా తమను వరిస్తుందని ఆశపడిన చాలా నేతలు%ా% కనీసం పండగ తర్వాతనైనా ప్రకటన ఉంటుందా లేదా అనే మీమాంసలో పడ్డారట. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 10 నెలలవుతున్నా%ా% కష్టపడ్డ తమను గుర్తించడం లేదని వాపోతున్నారట. కనీసం దీపావళికైనా తమ కళ్లలో ఆనందపు వెలుగులు నింపేలా%ా% పదవుల ప్రక్రియ పూర్తి చేయాలని కోరుతున్నారట. ఆలస్యం చేస్తే.. నేతలు, వాళ్లను నమ్ముకున్న క్యాడరూ.. నిరుత్సాహం చెందే అవకాశం ఉందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. ఇప్పటికే నేతలందరూ పార్టీ తీరుపై ఆగ్రహంగా ఉన్నట్టు అంతర్గతంగా చర్చ జరుగుతోంది. మరి, హైకమాండ్ ఎలా వ్యవహరిస్తుందన్నదే తెలియాల్సి ఉంది.

## సీఎం రేవంత్ వెర్సస్ బీఆర్ఎస్ నేతలు..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో ఓ వైపు హైడ్రా, మూసీ సుందరీకరణపై..ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం నడుస్తుండగా ఇప్పుడు కొత్తగా వాటికి జాబ్స్‌వార్ తోడయింది. డీఎస్సీ-2024 విజేతలకు తాజాగా నియాకమ పత్రాలు అందించిన సీఎం రేవంత్‌రెడ్డి..గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తమ కలలు నెరవేరుతాయని నిరుద్యోగులు భావిస్తే..కేసీఆర్ మాత్రం వారిని మోసం చేశారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలిచ్చిందని చెప్పారు.నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మండిపడుతున్నారు..బీఆర్ఎస్ నేతలు. కేసీఆర్ హయాంలో రికార్డు స్థాయిలో లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. అయితే ఆ విషయాన్ని తమ పార్టీ ప్రచారం చేసుకోలేకపోయిందన్నారు మాజీ ఎంపీ వినోద్. మార్కెటింగ్‌లో రేవంత్‌ను మించినవారు లేరని మండిపడ్డారు. మరోవైపు విద్యార్థులు, గురువుల ముందు కేసీఆర్‌ను విమర్శించడమే మీ విధానమా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎక్స్‌లో ప్రశ్నించారు..మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఈ ప్రభుత్వం ఇచ్చామని చెప్తున్న టీచర్ పోస్టులు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసినవి కాదా అన్నారు. ఎన్నికల ముందు మీరు చెప్పిన 25 వేల టీచర్ పోస్టులు ఎందుకు ఇవ్వలేదో ఆ గురువుల ముందు చెప్తే బాగుండేదన్నారు. ఎన్నికలప్పుడు 6వేల పాఠశాలలు మూత పడ్డాయని అబద్ధం చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఆ పాఠశాలల లిస్ట్ విడుదల చేస్తే బాగుండేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన "మన ఊరు మన బడి" కార్యక్రమం ఎందుకు ఆపేసారో చెప్పాలన్నారు సబిత. డీఎస్సీపైనా బీఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నారని అయినా 65 రోజుల్లోనే ప్రక్రియ పూర్తి చేశామంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. మరోవైపు బీఆర్ఎస్ నేతలు మాత్రం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం.. డిసెంబర్ 31లోగా 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని లేకుంటే ప్రభుత్వంపై పోరాటం తప్పదని హెచ్చరిస్తోంది కారుపార్టీ. మరి ఈ విమర్శలకు ప్రభుత్వం ఏ విధంగా కౌంటర్ ఇస్తుందో చూడాలి.

## ఇకపై బెంగళూరు తరహాలో చర్యలు..



**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ ఆస్తుల రక్షణ, అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాలపై ఉక్కుపాదం మోపుతూ దేశమంతా మార్మోగిన హైడ్రా కొద్దిరోజులుగా వెనకడుగు వేస్తోంది. అయితే, నగరంలో వరదలు, కారణాలు, తీసుకోవాల్సిన పరిష్కార చర్యలపై అధ్యయనం ప్రారంభించింది. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం కల్పిస్తామని, పర్యావరణానికి చెరువలే కీలకమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెరువు అమ్మ లాంటిదని వ్యాఖ్యానించిన కమిషనర్.. తాగు, సాగు నీరందించే చెరువులు పట్టణీకరణతో ప్రభావాన్ని కోల్పోయాయని అన్నారు.చాలా చెరువులు కనుమరుగైతే... ఉన్నవి కొన్ని మురికి కూపాలుగా మారిపోయాయని చెప్పారు. ప్రస్తుతం ఆ చెరువులకు పునరుజ్జీవనం ఇచ్చేందుకు హైడ్రా చర్యలు తీసుకుంటోందని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా కార్యాలయంలో 'లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా' ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ గురువారం వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని స్పష్టం చేశారు. చెరువుల పునరుద్ధరణలో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీ, బస్తీ వాసులు, స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వాములను చేయనున్నట్టు వెల్లడించారు.బెంగళూరు నగరంలో చెరువుల పునరుద్ధరణ జరిగిన తీరును హైడ్రా ఆఫీసు నుంచి కమిషనర్ రంగనాథ్ నేరుగా పరిశీలించారు. ఈ క్రమంలో అక్కడ మురుగుతో, నీళ్లు లేకుండా ఉన్న వాటిని ఎలా మంచినీటి చెరువులుగా మార్చారనేది ఆనంద్ మల్లిగవాడ్ ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బెంగళూరు మహానగరంలో మొత్తం 35 చెరువులను పునరుద్ధరించిన విధానాన్ని సోదాహరణంగా వెల్లడించారు. అతి తక్కువ వ్యయంతో చెరువులకు పునరుజ్జీవనం ఎలా కల్పించిందీ లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా తెలియజేశారు.

## ఆ 11 మంది ఏఐఎస్‌లు వెనక్కి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, అక్టోబర్ 10 : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొనసాగుతున్న 11 మంది ఆలిండియా సర్వీసెస్ (ఏఐఎస్) అధికారులకు ఎదురుదెబ్బ తగిలింది. తమ క్యాడర్‌ను మార్చాలని వారు పెట్టుకున్న విజ్ఞప్తిని కేంద్ర అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తిరస్కరించింది. ఇందులో తెలంగాణ నుంచి ఐదుగురు ఐఏఎస్‌లు, ముగ్గురు ఐపీఎస్‌లు ఉండగా, ఏపీ నుంచి ముగ్గురు ఐఏఎస్‌లు ఉన్నారు. వారిని వెంటనే రిలీవ్ చేయాలని ఈ నెల 9న రెండు రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్రం లేఖలు పంపింది. ఏపీ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, రొనాల్డ్‌రోస్, ఆమ్రపాలి కాట, వాణీప్రసాద్, ప్రశాంతి, ఐపీఎస్‌లు అంజనీకుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్నారు. తెలంగాణకు చెందిన ఐఏఎస్‌లు హరికిరణ్, శ్రీజన, శివశంకర్ ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్నారు. వారు తమ క్యాడర్‌ను మార్చాలంటూ గతంలో అంతర్గత వ్యవహారాల శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఇవి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉండటంతో వెంటనే దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు ఈ ఏడాది జనవరిలో తీర్పు ఇచ్చింది. ఈ మేరకు దీపక్ ఖండేఖర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. క్యాడర్ మార్పు కోరుకుంటున్న రెండు రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ ఏడాది జూలైలో ఢిల్లీకి వెళ్లి కమిషన్ ముందు తమ వాదనలు వినిపించారు. అనంతరం వారి ప్రతిపాదనలను 2లో

## రతన్ టాటా మరణంతో సామాన్యుడు ఎందుకు కన్నీరు పెడుతున్నాడు?



**నమస్తే హైదరాబాద్ :** అద్దాల మేడలో, ధగధగలాడే లైటింగ్స్ మధ్య.. ఉన్నోళ్లు మాత్రమే అలాంటి దుస్తులు వేసుకోగలరేమో అనుకునేలా ఉంటుందది. లోపలికి ఎంటర్ అయితే.. పేదవాళ్లు సైతం 150 రూపాయలు పెట్టి ఓ బ్రాండెడ్ టీ-షర్ట్ 2లో

## రాజకీయ భిక్ష పెట్టారు..



**నమస్తే హైదరాబాద్ :** ఏపీ సీఎం చంద్రబాబు, టీడీపీపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి. బీజేపీ ఆఫీసుకు వెళ్లి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. బుధవారంనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.. తాజాగా బీజేపీ ఆఫీసుకు వెళ్లి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. తన మనవరాలు వివాహానికి రావాల్సిందిగా కిషన్ రెడ్డిని ఆహ్వానించేందుకు ఆయన బీజేపీ పార్టీ కార్యాలయానికి వెళ్లారు. మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇద్దరు కిషన్ రెడ్డిని కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇటీవలే ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మల్లారెడ్డి.. ఆ తరువాత రోజు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ వరుస భేటీల వెనుక రాజకీయం ఉండొచ్చన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఎప్పటి నుంచో మల్లారెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. ఈ భేటీలు మరింత ఉత్కంఠ రేపాయి.అయితే, ఈ ప్రచారంపై మల్లారెడ్డి క్లారిటీ ఇచ్చారు. అలాంటిదేమీ లేదని.. తన మనవరాలి పెళ్లి ఉందని, పెళ్లికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేసినట్లు మల్లారెడ్డి క్లారిటీ ఇచ్చారు. మీరు టీడీపీలోకి వెళ్తున్నారా అని మీడియా ప్రశ్నించడంతో 2లో

# ఆ 11 మంది ఏఐఎస్‌లు వెనక్కి

కమిషన్ తిరస్కరించిందని కేంద్రం తాజా లేఖల్లో పేర్కొన్నది. ఈ నెల 16వ తేదీలోగా బదిలీ అయిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. మరోవైపు తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్‌ల్లో కొందరు ఏపీకి వెళ్లేందుకు సుముఖంగా లేరని తెలుస్తున్నది. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తెలంగాణలోనే ఉండేలా ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు సమాచారం.

# రాజకీయ భిక్ష పెట్టారు..

మల్లారెడ్డి మరోసారి టీడీపీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు తనకు రాజకీయ భిక్ష పెట్టాడని.. ఆయన దయవల్ల తాను ఎంపీ అయ్యానని, బీజేపీ– టీడీపీ పొత్తు వల్ల ఆనాడు పార్లమెంట్‌కు వెళ్లా" అని గుర్తుచేశారు. కిషన్ రెడ్డి తనకు చిన్నప్పటి నుంచి తెలుసని అందుకే నా మనవరాలి పెళ్లికి పిలవడానికి వచ్చానని రాజకీయ అంశాలు మాట్లాడలేదని మల్లారెడ్డి స్పష్టం చేశారు. నా మిత్రుడు కిషన్‌రెడ్డి రెండోసారి కేంద్రమంత్రి..బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కావడం సంతోషంగా ఉందని మల్లారెడ్డి అన్నారు.

# రతన్ టాటా మరణంతో సామాన్యుడు ఎందుకు కన్నీరు పెడుతున్నాడు?

కొనుక్కోగలిగినంత రేట్లు ఉంటాయి. అదే జూడియో. ఇక జాగ్వార్ అండ్ ల్యాండ్ రోవర్. హై–నెట్‌వర్త్ ఉన్నోళ్లు మాత్రమే కొనగలిగే లగ్జరీ కార్లు అవి. అంటే.. పేదోళ్లకి, ఉన్నోళ్లకి మధ్య తేడా గమనించి దానికి తగ్గట్టుగా వ్యాపారం చేసే ఒకే ఒక్క బిజినెస్‌మాన్ రతన్ టాటా. వ్యాపారం ఎంత పెద్ద స్థాయిలో చేసినా సరే.. సామాన్యుడి సైతం దృష్టిలో పెట్టుకుని వ్యాపారం చేసే ఒకే ఒక్కడు రతన్ టాటా. 'ఇలాంటి వ్యక్తి ఇంతకుముందు లేరు, ఇకపై ఉండరు'.. రతన్ టాటా గురించి ఒక్కమాటలో చెప్పాలంటే ఇంతకు మించి చెప్పలేం. అయినా సరే.. ఆయన జీవితంలోని కొన్ని విశేషాలను కచ్చితంగా చెప్పుకోవాల్సిందే. ఆనందం అంటే ఏంటి? ఒక్కొక్కరు ఒక్కో డెఫినేషన్ ఇస్తారు. కాని, రతన్ టాటా ఇచ్చిన నిర్వచనం.. అనిర్వచనీయం. %×అంవటఅఋఎశ్రీవ% అంతే. రతన్ టాటాను ఓ స్నేహితుడొచ్చి హెల్ప్ అడిగారు. 'నాకు తెలిసిన దివ్యాంగులు ఉన్నారు, రఫ్‌గా ఓ 200 మంది ఉంటారు, వాళ్లకి వీల్ చైర్స్ కొనిస్తావా' అని. అడక్కుండానే సాయం చేసే మేరునగధీరుడు మన రతన్ టాటా. అడిగితే కాదంటారా. వీల్ చైర్స్ డిస్ట్రిబ్యూట్ చేసే రోజు టాటాను కూడా రమ్మన్నారు ఆ స్నేహితుడు. పంపిణీ అయిపోయింది. ఓ దివ్యాంగుడు వచ్చి రతన్ టాటా కాలు పట్టుకున్నాడు. 'ఏం నాన్నా.. ఏమైనా కావాలా' అని అడిగారు టాటా. 'ఏమీ వద్దు సార్.. కాసేపు మీ ముఖాన్ని అలా చూడనివ్వండి' అని అడిగాడా దివ్యాంగుడు. ఎందుకో తెలుసా.. ఎప్పుడైనా స్వర్గంలో మిమ్మల్ని చూస్తే నేను గుర్తుపట్టాలి కదా, ఈ వీల్ చైర్ ఇచ్చినందుకు మళ్లీ థ్యాంక్స్ చెప్పాలి కదా.. అంటే, మీ ముఖం నాకు బాగా గుర్తుండాలి కదా, అందుకే మిమ్మల్ని కాసేపు ఇలాగే చూడనీయండి' అన్నాడు. రతన్ టాటా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఓసారి ఆ దివ్యాంగులందరినీ తేరిపారా చూశారు. ఆ వీల్‌చైర్లు తమకేదో రెక్కలు ఇచ్చినట్టు.. పక్షుల్లా విహరించడం మొదలుపెట్టారు. వాటితో రన్నింగ్ రేస్ పెట్టుకున్నారు. ఆ దివ్యాంగుల ముఖాల్లో ఆ రోజు చూసిన ఆనందాన్ని అలాగే గుండెల్లో నింపుకున్నారు. అప్పుడు చెప్పుకున్నారు.. 'ఆనందం అంటే మరొకరి జీవితంలో ఆనందాన్ని చూడ్డమే' అని. రతన్ టాటా కాదు ఆయన 'రత్న' టాటా. పుట్టుక పార్సీ అయినా పదహారణాల భారతీయుడు. స్కూల్ పుస్తకాల్లో కచ్చితంగా ఉండాల్సిన ఓ పాఠ్యాంశం. నిఖార్సైన దేశభక్తుడు. దేశభక్తినంతటినీ త్రాసులో ఓవైపు పెట్టి, రతన్ టాటాను మరోవైపు కూర్చోబెడితే మొగ్గు టాటా వైపే ఉంటుంది. అసలైన ఆనందానికి పేరు.. రతన్ టాటా. ఈ దేశంలో వ్యాపారవేత్తలు చాలామంది ఉన్నారు. ప్రపంచ కుబేరుల జాబితాలో బోలెడు మంది ఉన్నారు. కానీ రతన్ టాటా లాంటి వాళ్లు ఒక్కరే ఉంటారు.

# పీఏసీ చైర్మన్ గా హో బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : అసెంబ్లీ ప్రాంగణంలో దసరా హోపర్వదినం సందర్భంగాహోపీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ గురువారం సచివాలయంలో బాధ్యతలు చేపట్టారు. మొదటగా గాంధీ హోతన ఛాంబర్ లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి హోఆశీర్వచనాలు అందించారు.హోఅనంతరం హో తెలంగాణ శాసన మండలి హోచైర్మన్ హోగుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ హోగడ్డం ప్రసాద్ కుమార్ లనుహోహోఅరికపూడి గాంధీ హోమర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో హోలెజిస్లేచర్ సెక్రెటరీ శ్రీ డాక్టర్ నర్సింహా చార్యులు హోగారు, హోకార్పొరేటర్లు హో రాగం నాగేందర్ యాదవ్,దొడ్ల వెంకటేష్ గౌడ్ ,నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ హో, నాయకులు సంజీవ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజు, మారబోయిన రాజు యాదవ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రసాద్, కోనేరు ప్రసాద్ , శ్రీనివాస్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, అక్బర్ ఖాన్, పోతుల రాజేందర్, అనిల్ రెడ్డి, కాశినాథ్ యాదవ్, %వీణ% ఇబ్రహీం, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, రాజు యాదవ్ , చైతన్య నరేందర్ బల్లా, శశాంక్ , కంది జ్ఞానేశ్వర్, హోమధుకర్, పవన్ హోతదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం..... శక్తి రూపం

- **బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్**
- **శ్రీ వైష్ణవి యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో దీపాలంకరణ**
- **ముఖ్యఅతిథిగా నగర మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు...**



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి,అక్టోబర్ 10): సృష్టికి మూలం అమ్మవారని, శక్తి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యమని నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలోని శ్రీ వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ చీరాల నరసింహ, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.అనంతరం ఆలయ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన దీపాలంకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దైవ చింతనతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అమ్మవారి చల్లని చూపు ప్రజలపై తప్పక ఉంటుందన్నారు. బోడుప్పల్ నగర ప్రజలందరిని అమ్మవారు చల్లగా ఉండేలా చూడాలని మొక్కారు. ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని దైవ చింతనలో ఉండలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బోమ్మక్ బాలయ్య, తోటకూర రవీందర్ యాదవ్, నాయకులు దొంతర బోయిన కృపా సాగర్ ముదిరాజ్ నిర్వాహకులు కుక్కల రాజు,కుక్కల స్వామి,రాజు యాదవ్,సాయికుమార్, చందు,బాలు,రాజు,బుంగ శివ, కిట్టు, యశ్వంత్,అలివేల,జయంతి,కవిత, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాలు

## ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



నమస్తే హైదరాబాద్ (శేరిలింగంపల్లి న్యూస్) తెలంగాణలో బీ.సీ. సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేతలు జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి ప్రభుత్వ%శీ% సమగ్ర కుల గణన రెండు నెలల్లో పూర్తి చేయాలనీ ఆదేశించిన నిర్ణయంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారు, ఎమ్మెల్యే శ్రీహరి గారు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులుతో పాటు సగర/ఉప్పర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర గారితో పాటు పలువురు బీసీ సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో అంబరాన్నింటిన బతుకమ్మ సంబురాలు



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబురాలను శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆ డ ఎ డ ు ు చ ు ల ు చందానగర్,మియాపూర్,శేరిలింగంపల్లి,హఫీజ్ పెట్,కొండాపూర్ డివిజన్ లలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పువ్వు ల తో బతుకమ్మలను అందంగా పేర్చి ఆటపాటలతో ఆడిపాడి హోబతుకమ్మ పండుగను హోఘనంగా జరుపుకున్నారు.రంగు రంగు పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలు పేర్చి,పిల్లలు,పెద్దలు బతుకమ్మ ఆట ఆడి పాడారు.గునుగు, చామంతి, బంతి, గుమ్మడి, తంగేడు తదితర తొమ్మిది రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి మధ్యలో పసుపుతో గౌరమ్మను చేసి ప్రతిష్ఠించారు.ఆటపాటలతో హోరెత్తించారు.వెళ్లిరా బతుకమ్మ.. మళ్లీ రావమ్మా' అంటూ ఆడపడుచులు బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# గౌడన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత



- **కాటమయ్య రక్ష కిట్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని**
- **కాటమయ్య రక్షణ కవచం గీతా కార్మికులకు ఒక వరం**
- **బుర్ర శ్రీనివాస్ గౌడ్**
- **కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

హనుమకొండ, అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు, వృత్తి అదారిత కుటుంబాలకు అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమకొండ జిల్లా బి సి సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ సోదరులకు కాటమయ్య రక్షా కిట్ లను పంపిణి చేశారు. పండుగ వేళ గౌడన్నలకు రక్ష కిట్ లను నా చేతుల మీదుగా పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. ప్రభుత్వం తరపున అందిస్తున్న కిట్ వలన ప్రాణాపాయా స్థితుల నుంచి కాపాడటం చాలా ఆనందంగా ఉందన్నారు. గౌడ కులస్తులకు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హల్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాటమయ్య రక్షణ కవచం జిల్లా హెడ్ ట్రైనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాటమయ్య రక్షణ కవచం గీతా కార్మికులకు ఒక వరం అని ఈ సేఫ్టీ మోకును అందిస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సుదీర్ఘకాలంగా గీతా కార్మిక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కార దిశగా ప్రభుత్వం చొరవచూపేలా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్,జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి,ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, కల గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ సలహాదారులు మోడం రాజేందర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర్, జిల్లా వెనుకబడిన శాఖ అధికారి రామ్ రెడ్డి, గౌడ్ కుల నేతలు, నాయకులు, ఎక్సైజ్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# మరిపెల్లిగూడ దుర్గామాత గుడి వద్ద అన్నప్రసాద కార్యక్రమం



ఘట్కేసర్ అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మరిపెల్లిగూడ దుర్గమ్మ గుడి వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పానుగంటి శ్రీను విచ్చేశారు, ఈ అన్నప్రసాద కార్యక్రమం దాతలు, చిలుగురి మంకయ్య, చిలుగురి హరికృష్ణ, ఈది గళ్ళ బాలకృష్ణ, రాపోలు నరేష్, చిలుగురి లక్ష్మణ్. ఈ కార్యక్రమానికి ఎన్ఎఫ్సీ నగర్ మాజీ సర్పంచ్ స్టీవెన్, గణపురం మాజీ సర్పంచ్ పావని వెంకటేష్, మాజీ ఎంపిటిసి మంకం రవి, జనరిక్ మెడికల్ షాప్ సాయికుమార్, మాజీ సర్పంచ్ చిలుగురి మంగమ్మ సాయిలు, మర్పల్లిగూడెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మేడిపల్లి క్రాంతి కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): మేడిపల్లి క్రాంతి కాలనీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఆడబిడ్డల సందడితో కాలనీ మారుమోగింది. వివిధ రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల హరిదాసు పాటలతో సంబరాలు మరింత జోష్ గా సాగాయి. ఈ సందర్భంగా రోహిణి, స్రవంతి, సంతోష్, మేఘన, మృదుల, లక్ష్మి, సునీత, శ్వేత, సంగీత, శశికళ తదితరులు పాల్గొని తమ సంబరాలను శోభాయమానంగా కొనసాగించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, ప్రతి కుటుంబం ఆనందంగా ఈ పండుగను జరుపుకోవాలని మహిళలు ఆకాంక్షించారు.

# గొల్లపల్లి లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..!





నమస్తే హైదరాబాద్ (దేవరుప్పుల ప్రతినిధి అక్టోబర్ 10 ): దేవర్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఊరూవాడా.. ఉయ్యాల పాటలతో మారుమోగాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. గాజుల చేతుల చప్పట్లతో.. వీధులన్ని మారుమోగాయి. హరివిల్లు నేలపై పరుచుకుందా అన్నట్లుగా మహిళలు, యువతుల కేరింతలతో ఊర్లన్నీ సందడిగా మారాయి. గౌరమ్మను కొలుస్తూ జరుపుకున్న సద్దుల బతుకమ్మ వేళ మండలం అంత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా చౌరస్తాలన్నీ బతుకమ్మలతో, ఆడపడుచులతోనూ మురిసిపోయాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు..

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## ఆటపాటలతో ఆడి పాడిన మహిళలు, యువతులు చిన్నారులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 10: తుంగతుర్తి వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఊరూవాడా.. ఉయ్యాల పాటలతో మారుమోగాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. గాజుల చేతుల చప్పట్లతో.. వీధులన్ని మారుమోగాయి. హరివిల్లు నేలపై పరుచుకుందా అన్నట్లుగా మహిళలు, యువతుల కేరింతలతో ఊర్లన్నీ సందడిగా మారాయి. గౌరమ్మను కొలుస్తూ జరుపుకున్న సద్దుల బతుకమ్మ వేళ మండలం అంత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా చౌరస్తాలన్నీ బతుకమ్మలతో, ఆడపడుచులతోనూ మురిసిపోయాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్




నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): సద్దుల బతుకమ్మ సంబరాల్లో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కలిసి కూకట్ పల్లి రంగదాముని చెరువు కట్టపై ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో గౌరవప్రదంగా పాల్గొన్నారు, వేడుకల్లో పాల్గొన్నటువంటి మహిళా సోదరీమణులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుక నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు,అనంతరం వారిని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు ఎమ్మెల్సీ కుర్మయ్య, నవీన్ రావు ఘనంగా సన్మానించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలని మోకాళ్ల మీద నడుస్తూ నిరసన



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 10: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నియోజకవర్గనికి కేంద్ర బిందువు అయిన తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో రెండవ రోజు మండల కేంద్రంలోని గురువారం మెయిన్ రోడ్ పై మోకాళ్ళ మీద నడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యులు తడకమళ్ళ రవికుమార్, మట్టిపెల్లి వెంకట్ మాట్లాడుతూ ఈనెల 11న తొండ తిరుమలగిరిలో నిర్వహిస్తున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని బేషరతుగా నిలిపివేయాలని ప్రాంతీయుడాని నమ్మి తుంగతుర్తి ప్రజలు 50 వేల ఓట్ల మెజార్టీతో మందుల సామేల్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గద్దెనిక్కినాక తుంగతుర్తి అభివృద్ధిని కాలరాస్తూ అభివృద్ధిని అడ్డుకునే విధంగా నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ తీరని ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తన నిర్ణయాన్ని మార్చుకొని తుంగతుర్తి అభివృద్ధికి సహకరించాలని లేనియెడల తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యులు మట్టిపెల్లి శ్రీశైలం యాదవ్, బొంకురి మల్లేష్, బొంకూరి మధు, కొండగడుపుల శ్రీకాంత్, కొండగడుపుల వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, కాసర్ల రాజశేఖర్ , తడకమళ్ళ అనిల్, చింతకుంట్ల సురేష్, బొంకూరి సాయి కుమార్, తడకమళ్ళ మధు, బత్తుల సతీష్, ఏపూరి మహేష్,కొండ మధు, కొండగడుపుల శ్రీను, గడ్డం నితిన్, బొంకూరి బాలకృష్ణ, పోతరాజు మహేష్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# దసరా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్






నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :నగరంలో దసరా సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి బతుకమ్మ ఆటలు, కోలాటాలు, నృత్యాలు పూజలు, అన్నదానాలు ,పాటల కచేరీలు సంస్కృతి సాంప్రదాయాల కలబోత మొత్తంగా దసరా కోలాహలంగా ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. కెపిహెచ్బి కాలనీ లో కాంగ్రెస్ నాయకుడు శేషగిరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో 12 అడుగుల అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేశారు గత ఏడు రోజులుగా ఇక్కడ విశేష పూజలు జరుగుతున్నాయి గురువారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమాల్లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు మహిళలు ఆడిన దాండియా బతుకమ్మ ఆటలను తిలకించారు.



# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ..

నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): దసరా మహోత్సవాల సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లాస్ట్ బస్ స్టాప్ వద్ద జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అమ్మవారిని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, ఎం కృష్ణారావు, కట్టా శ్రీనివాసరావు, దయానంద్, ఎల్లగౌడ్, పోశెట్టిగౌడ్, ధీరజ్, డి శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, రఘు, స్వరాజ్యం, కొండారెడ్డి, నవీన్ రెడ్డి, పవన్ కుమార్, ప్రవీణ్, సంతోష్ బిరాదర్, మల్లేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



నాగారం నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 10) మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు జరిగే బతుకమ్మ పండుగ లో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందడి అంతా ఆ రోజే కనిపిస్తుంది. ఆడపడుచులు పసుపు కొమ్ములతో గౌరమ్మను చేసి తంగేడు పూలు, గునుగు పూలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.సద్దుల బతుకమ్మ రోజు ప్రత్యేకమైన నైవేద్యాలు సమర్పించారు . పిల్లలు పెద్దలు ఆడి పాడారు.ఇస్తినమ్మా వాయనం పుచ్చుకుంటినమ్మ వాయణం అంటూ ఒకరికొకరు వాయణాలు ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మ మీద కొలువైన గౌరమ్మను ఆ తల్లి గంగమ్మ ఒడి (సమీప చెరువు)లో వదిలిపెట్టి వెళ్ళిరా బతుకమ్మ మళ్లీరావమ్మ అంటూ ఘనంగా సాగానంపారు.

# తుంగతుర్తి మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు...

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 10: మండల పరిధిలోని పలు గ్రామాలలో మహిళలంతా బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు తుంగతుర్తి, వెంపటి, గానుగుబండ, తూర్పుగూడెం, అన్నారం, వెలుగుపెల్లి, కరివిరాల, కొత్తగూడెం, గొట్టిపర్తి, పలు గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మను తెలంగాణ సాంప్రదాయాల సూచికగా పలు గ్రామాలలోని మహిళలంతా రంగు రంగు పూలతో అలంకరించిన బతుకమ్మలతో ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, దాయం ఝాన్సీ రెడ్డి పలు గ్రామాలలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు మహిళలు, పురుషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...





# రతన్ టాటాకు నివాళు లర్పించిన బిజెపి శ్రేణులు




ఘట్కేసర్ అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ సంఘాల ఆధ్వర్యంలో భారతదేశ ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ రతన్ టాటా చిత్రపటానికి ఘన నివాళి, అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి వారి యొక్క మానవతా దృక్పథం, దేశభక్తి, దేశ సేవ గురించి వారి యొక్క జ్ఞాపకాలను స్మరించుకొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ గారు, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, అఖిలభారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర నాయకులు అంకం శ్యామ్ కిరణ్, బిజెపి ప్రధాన కార్యదర్శి గుండ్ల రామతీర్థ, పల్లె మధు, తుకారం, సిద్ధిరాజు, ప్రశాంత్, పోలగోని రాజేష్ మొదలైన బిజెపి నాయకులు ఏబీవీపీ కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొని వారి యొక్క సందేశం ఇచ్చారు.

# సద్దుల బతుకమ్మ సంబరాలో పాల్గొన్న కౌన్సిలర్ చింతల రాజశేఖర్



పోచారం అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ పలుచోట్ల సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్నోజిగూడ, లక్ష్మినర్సింహా స్వామి కలని, ఎల్ ఐ జి లో మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ కోలాటం కూడా ఆడారు. మహిళల్లో పండుగ ఉత్సాహాన్ని నింపుతూ వారితో మమేకమైన ఆయన.. బతుకమ్మ ఆడటంతో అందరిలోనూ ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా... కౌన్సిలర్ చింతల రాజశేఖర్ ఆడ బిడ్డలకు సద్దుల బతుకమ్మ, దసరా %-% విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రకృతిలో లభించే తీరొక్క పూలను సేకరించి వాటిని అందంగా వలయాకృతిలో పేర్చి అమ్మవారు ఆ పార్వతీదేవికి ప్రతిరూపమైన గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ అన్నారు. ఈ కార్యక్రమం శ్రీకాంత్ చౌదరి, మోహన్, ఆంజనేయులు గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డ్ ఎన్ఎఫ్సీ నగర్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రమాదేవి గౌడ్



ఘట్కేసర్ అక్టోబర్ 10(నమస్తే హైదరబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ 2వ వార్డ్ లో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ కొమ్మ గోని రమాదేవి మహిపాల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ వార్డ్ మెంబర్ విమల శశికళ, రెండోవాడు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 1వ వార్డ్ లోబతుకమ్మ వేడుకలు పాల్గొన్న కొన్నే మాధవి

ఘట్కేసర్ అక్టోబర్ 10(నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ 1వ వార్డు మహిళలు అందరు కలసి బతుకమ్మ వేడుకలు ఘనంగా చేసుకున్నారు. బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ కొన్నే మాధవి శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డ్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ):మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయం లో దేవి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా ఏర్పాటుచేసిన అమ్మవారిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు
అనంతరం
ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబురాల్లో మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్,మహిళతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడారు.
పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆడపడుచులు అందరికీ మేయర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి,పలు డివిజన్ల కార్పొరేటర్లు పిట్టల మల్లేష్,పాశం శశిరేఖ బుచ్చి యాదవ్,సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి,చింతల నరసింహారెడ్డి,తవిటి ప్రశాంత్ వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక లాంఛనాలతో ముగిసిన రతన్ టాటా అంత్యక్రియలు



దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా అంత్యక్రియలు ముంబయిలోని వర్లి శ్మశాన వాటికలో ముగిశాయి. మహారాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు నిర్వహించింది. మహారాష్ట్ర సర్కార్ అధికారికంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం తరఫున హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు.రతన్ టాటా అంతర్జాతీయ స్థాయి సంస్థను నెలకొల్పి లక్షలాది మందికి ఉపాధి కల్పించి, తన సంపాదనలో 60 శాతానికిపైగా పేదల సంక్షేమానికి ఖర్చు పెట్టారు. రెండు దశాబ్దాలకు పైగా టాటా గ్రూప్‌నకు అధిపతిగా ఉన్న రతన్ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో దక్షిణ ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. అధికారులు కడసారిగా నివాళులు అర్పించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..